
# పోగడరా నీ తల్లి భూమి భారతిని



**దాట్ల నారాయణమూర్తి రాజు**

ఒక అబ్బాయి, ఒకమ్మాయి ప్రేమించుకున్నారు.

అబ్బాయింకా జీవితంలో స్థిరపడలేదు. ఒంటికి పాతికేళ్ళ వయసు, చేతిలో ఆంధ్ర యూనివర్శిటీ ఆప్యాయంగా ఇచ్చిన అందమైన డిగ్రీ సర్టిఫికేటు ఉన్నాయి. అబ్బాయి బాగుంటాడు. అతని జుత్తు సహజంగా ఉంగరాలు, ఉంగరాలుగా ఉండటం వల్ల రోడ్డుమీద నడుస్తున్నప్పుడో, లేకపోతే సిటీ బస్సు ఎక్కినప్పుడో లేకపోతే జగదంబా దగ్గర నిలుచున్నప్పుడో ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒక అమ్మాయైనా అతనివేపు చూడక తప్పదు. దాని క్కారణం అతని జుత్తు కావచ్చు. అదేకాకుండా తెల్లగా స్వచ్ఛంగా మాయ తెలీని అతని కళ్ళు చురుగ్గా చూస్తుంటాయి. నవ్వితే అందమైన అమ్మాయి నవ్వినట్టుగా పసందుగా నవ్వగలడు. అంతేకాకుండా విట్టిగా మాట్లాడగలడు కూడా. అతన్తో ఒకసారి పరిచయమైన వాళ్ళు అంత వేగిరం అతన్ని వదిలి పోలేరు. దాని క్కారణం అదీ ఇదీ తెలీని ఏదో ఆకర్షణుంది అతనిలో.

అమ్మాయి కూడా బాగుంటుంది. సన్నగా, పొడవుగా ఉంటుంది. బాగా పండిన బంగినిపల్లి మామిడి పండు రంగులో ఆమె శరీరచ్ఛాయ ఉంటుంది. లగా ఉండే ఆ ముఖంలో విశాలమైన కళ్ళు ప్రబంధ కవులు ప్రబంధ సుందరిని వర్ణించేటట్టుగా కలువరేకుల్లా ఉంటాయి. కోటేరేసిన నాసిక అంటారు. అచ్చు అలాగే ఉంటుంది నాసిక. చిన్నినోరు. జలపాతంలా జాల్వారే జుట్టు ఆమె పిరుదుల వరకూ వ్రేలాడ్డం వలన ఎట్నించిచూసినా ఆ అమ్మాయి అందంగానే కన్పిస్తుంది. ఆ అమ్మాయి మాతృభాష తెలుగు కాకపోవడంవల్ల, వచ్చీరాని తెలుగు చిలకలా పలకడంవల్ల ఆ పలికే పలుకులు నిజంగా చిలకపలుకుల్లా అంచక్కగా ఉంటాయి. ఆ అమ్మాయికి నాట్యం వచ్చు. శాస్త్రీయంగా పాడగలదు కూడా.

అందుచేత ఇన్ని లక్షణాలున్న అమ్మాయి కనుకనే ఆ అబ్బాయి ఆమెను ఏరి,కోరి ప్రేమించాడంటే అది తప్పు. ఇద్దరి గురించి ఇద్దరికీ ఏం తెలీకుండా ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఆ అమ్మాయికి మంచి ఆస్తి, ఏది కావాలన్నా క్షణమ్మీద తెచ్చిచ్చే తలిదండ్రులు, ఏ పని చెప్పినా 'అమ్మాయిగారి కోపం తెప్పించకుండా' వెరీ వెరీ అర్జంటుగా చేసెయ్యడాని' సిద్ధంగా ఉన్న పనివాళ్ళూ, పాలకోవాలా మెరిసే కొత్త మేడ, సబ్బు బిళ్ళలా మిలమిల లాడే కారూ ఇలాంటివన్నీ ఆ అమ్మాయి.కున్నాయని ఆ అబ్బాయికి తెల్సు. తను ఒకవేళ ఆ అబ్బాయిని కనుక పెళ్ళిచేసుకుంటే అతగాడి వెనక స్కూటర్ మీదకాదు, కనీసం సైకిల్ వెనకాలైనా కూర్చోపెట్టలేడని, అమెరికన్ జార్జెట్ కాదు కనీసం ఖరీదైన వాయిల్ చీరైనా కొనిపెట్టలేడని, సినిమాకైనా కనీసం డీలక్స్‌లోకి తనని తీసుకెళ్ళలేడని, ఇంటర్వెల్‌లో కూల్‌డ్రింకులు ఇప్పించలేడని, క్యాడ్‌బరీస్ చాక్లెట్లు తినిపించలేడని ఆ అమ్మాయికి తెల్సు.

అయినా వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు.

ప్రస్తుతం వాళ్ళిద్దరూ ఈ సమయంలో భీమునిపట్నం సముద్రానికి ఎదురుగా, ఐస్ ఫ్యాక్టరీ దాటాక ఫర్లాంగు దూరం నడిస్తే వచ్చే సరుగుడు తోటలో అటూ ఇటూ ఎవరికీ కనబడకుండా కాపలా కాస్తున్న ఎర్రమట్టి దిబ్బల మధ్య కూర్చున్నారు.

అమ్మాయి నీలం చీర కట్టుకుంది. అదే రంగు జాకెట్టు వేసుకుంది. అదే రంగు రిబ్బన్లు ! ఆతే

రంగు హెయిర్ పిన్నులు, అదే రంగు లాకెట్టు అన్నీ ఎందుకు చెప్పడం ఆ అమ్మాయి వేసుకున్నవన్నీ నీలం రంగువే. ఆ అమ్మాయికి ఆ రంగు ఇష్టమో కాదో నాకు తెలీదు కానీ ఆ సమయంలో ఆ అమ్మాయి ఎదురుగుండా కనబడే సముద్రం నీళ్ళలోని నీలిమను తీసుకొచ్చి చేసిన వ్యష్టమైన నీలి నీలి బొమ్మలా అంచక్కగా మెరుస్తూంది.

పరి అబ్బాయి. అబ్బాయి మాత్రం మేచింగు వేసుకోలేదు. ఏదో కాఫీగుండ రంగు పేంటుమీద నల్లరంగుగీతల బుష్‌షర్టు వేసుకున్నాడు. ఆ షర్టుకి అక్కడక్కడా చిరుగు లున్నాయి. అతనికి ఉన్న వాట్లో అదొక్కటే మంచి జత. ఈ రెండు విషయాలూ ఆ అమ్మాయికి తెలీకుండా జాగ్రత్త పడుతున్నాడు ఆ అబ్బాయి.

గుంపుగా ఉన్న సరుగుడు చెట్ల మధ్య ఒక చెట్టుకి చేరబడి కూర్చుంది ఆ అమ్మాయి. ఆ అమ్మాయి ఒడిలో తలపెట్టుకుని ఇటో ప్రక్కకి కాళ్ళు చాపుకుని ఉన్నాడు అబ్బాయి.

వాళ్ళకి కొంచెం దూరంలో ఉన్న కొబ్బరిచెట్ల రెమ్మలు నవ్వలేక, నవ్వలేక నవ్వుతున్నాయా అన్నట్లు గాలికి ఉండుండి కదులుతున్నాయి. ఆ పక్కనే




వెదురు పొద ఉండడం, దాని మీదుంచి వచ్చే గాలి, వెన్నెల పాట లాగా, ఆ పాటకి వాయించే వ్యూటు లాగా వినపడుతూంది.

కొంత సేపయ్యాక ఆ అబ్బాయి

"ఏమైనా చెప్పు. ఎందుకీ మౌనం" అన్నాడు

"ఏం చెప్పను" అన్న దా అమ్మాయి.

"నే చెప్పనా?" అన్నా డా అబ్బాయి.

"ఊ" అన్నది మన్నితంగా ఆ అమ్మాయి.

"నువ్వో ఆస్తి, అంతస్తూ, హోదా కలిగిన అమ్మాయివి. మరి నేను. ఇవేవీ లేని అనామకుణ్ణి" అన్నాడు.

"ఇలాంటి మాట మరోసారి అన్నావంటే నీతో నేను మాట్లాడను. తెలిసిందా" అన్నదా అమ్మాయి కించిత్తు కోపం అభినయిస్తూ.

"సరేలే. అవన్లే. పోనీ మనది ఉత్తి ప్రేమేనా ఇంకేమైనా ఉందా."

"ఏమైనా ఉందాంటే."

"ఏమైనా అంటే. మేరేజి ప్రపోజల్."

"పెళ్ళి చేసుకుందాం. దాని కేం. నువ్వు వేగిరం ఉద్యోగం సంపాదించేసుకో. నే నీతో వచ్చేస్తాను. అప్పుడు హాయిగా ఉండచ్చు". ఆ మాటలు ఆ అబ్బాయి కళ్ళల్లో ఎన్నెన్నో కొత్త కొత్త కాంతుల్ని నింపాయి. ఆ మాటలకు ఆ అబ్బాయి ఎంతో ప్రేమతో పొంగి పోయాడు.

"నిజంగా".

"ని. జం."

ఒక్కసారి అబ్బాయి ఆ అమ్మాయిని గట్టిగా వాటేసుకుని వట్టేసి బుగ్గ కొరికేశాడు. ఇంకేవేవో చేశాడు. అలా చెయ్యడం ఆ అమ్మాయి కిష్టమే.

"ఛీ పాడు పిల్లాడా. నే వెళ్ళి పోతా" అన్నది చిలిపిగా. ముందుకి జరిగి కాళ్ళు మడత బెట్టుకుని వెట్టు వాన కనుని కూర్చుంది.


"వెళ్ళద్దు." బతిమాలుతున్నట్టుగా అన్నా డా అబ్బాయి.

"ఉ. . .త్తి. . .నే." అలలా నవ్వింది ఆ అమ్మాయి.

"ఆ నవ్వే నా కిష్టం. ఆనవ్వే మనిద్దర్నీ కలిపింది కదూ" అన్నా డా అబ్బాయి. ఆ నవ్వు ఎప్పుడు. ఎలా వాళ్ళిద్దర్నీ ఏ రాంనగర్ బస్టాపులో కలిపిందో, ఏ శ్రీ కన్య థియేటర్ డీలక్స్ కౌంటర్లో కలిపిందో, లేకపోతే ఏ జూలాజికల్ పార్కులో కలిపిందో ఏ పాంచీచ్‌లో కలిపిందో జ్ఞాపకంచేసుకుంటున్నట్టుగా ఆ అమ్మాయికి చెట్టుకి తలాన్చి, నీలం చీరలా ఉన్న ఆకాశం వేపు ఆ చీర మీద పువ్వుల్లా ఉన్న పక్షుల వేపు చూస్తూంది.

ఆ అబ్బాయి ఆ అమ్మాయి పాదాలకున్న వెండి పట్టీల వేపు చూస్తూ, ఆ పాదాల అందం, వాటికి పట్టీలు ఇచ్చేరెట్టింపు అందాన్ని చూస్తూ కూర్చు న్నాడు.

అదే సమయంలో ఎక్కణ్ణుంచి వచ్చిందో కండ చీమ ఆ అమ్మాయి పాదాల వేపు జోరుగా, హుషారుగా వడుస్తూంది. కాసేపట్లో అది ఆ అమ్మాయి సుతిమెత్తని పాదాల్ని కరవచ్చు. దానికి ఆసుకుమారమైన అమ్మాయి బాధ పడచ్చు. ఆమె బాధని చూడలేని ఆ అబ్బాయి ఆ కండ చీమను పట్టి కసితీరా ఏ పార్టుకి ఆ పార్టు






పూడదీసి నవ్వుతూ చంపేసి ఆ అమ్మాయి వేపు చూశాడు.

"చంపేశావా" అన్న దా అమ్మాయి.

"నిప్పు కుడుతుంది. అందుచేత. నీ నవ్వుని అన్న నీ బాధని నేను చూడలేను" అన్నా డా అబ్బాయి మామూలుగా.

"మంచి పని చేశావు" అన్నది ఆ అమ్మాయి వెటకారంగా.

"ఏం?"

"అయినా అది నీ కేంచేసింది? అది నిన్ను కుట్టడానికే వస్తుందని నీ కేం తెలుసు. నువ్వు పట్టి చంపెయ్యక పోతే తన దారిని తాను పోయేదేమో! నీ. ము వ్వలా అనవసరంగా చీమను చంపేశావు. అదెంత బాధ పడిందో. తాను చచ్చి పోయే ముందు ఎంత నిస్సహాయంగా అరిచిందో. ఎంత విలవిల్లాడిందో నువ్వూహించ గలవా. అలాంటి నోరు లేని జీవుల్ని చంపడం నా కిష్టం లేదు. తెలుసా? దీనిని బట్టే నీ మనస్తత్వం నాకు తెలుస్తూంది. ఎదుటి వాళ్ళు బాధ పడుతుంటే దానిని నువ్వు వినోదంగా తీసుకొని ఆనందించ గలవు. అవునా" అన్నది. ఆ సమయంలో ఆ అమ్మాయి ముఖం ఎందుకో ఎర్రగా అయింది



హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...

అమిత తెల్లగా, కనువిందుగా.

మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా? ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్.

హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. సర్ఫ్, రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతి ఇస్తుంది హై పవర్ సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడటంలో మరి ఆశ్చర్యం ఏముంది గనక?




ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU. 220-203 Tb

కళ్ళల్లో ఏదో అదీ ఇదీ తెలీని భావం కనిపించింది ఆ అబ్బాయికి. దానికి కారణం తను పీసును పంపడం వల్లనే వచ్చిందని తెలుసుకున్నాడు. ఆ తరవాత ఆ అబ్బాయికి సరదా వేసింది. సంతోషం అనిపించింది.

"ఎంత పవిత్రం ఈ అమ్మాయి మనసు" అనుకున్నాడు. ఆ మాటే అన్నాడు ఆమెతో.

"ఇలాంటివి ఈసారి నే వ్రాస్తే ఊరుకోను. ఆఁ" అన్నాది.

ఆ తర్వాత మళ్ళీ మామూలే. ఇద్దరూ చేతులూ చేతులు కలుపుకుని భీమిలి రోడ్లమ్మట దారిలో పోయే పల్లెటూరి వాళ్ళని అల్లరిచేస్తూ ఆకతాయిగా తిరిగారు. కొబ్బరితోటలో బాగా కాయలున్న చెట్టెక్కి, ఆ అబ్బాయి రెండు కొబ్బరికాయల్ని తెంపి తెస్తే, వాటిని కష్టపడి బద్దలుకొట్టుకుని తాగుతున్నప్పుడు తోటమాలి వస్తే, వాడిచేత చీవాట్లు తిని, డబ్బులిచ్చేసి గొడ్డు పొడకొప్పి విరగబడి నవ్వుకున్నారు. కాచ్చిళ్ళు వెత్తుకుని ఆ అమ్మాయి కెరటాల్లో చిన్న పిల్లలా గెంతుతున్నప్పుడు 'నాకు దొరక్కుండా నువ్వు తప్పించుకో చూద్దా'మని ఇద్దరూ ఇసకమీదపరుగెట్టి, పరుగెట్టి అలసిపోయి, అలసిపోయి ఒకరి ఒళ్ళో ఒకరువాలుకుని ఆయాసం తీరేవరకూ గడిపారు. నిర్మానుష్యంగా ఉండే భీమిలి నృసింహస్వామి కొండపైనుంచి ఒకర్ని ఒకరు గట్టిగా పట్టుకుని పిచ్చిగా అరిచారు.

అలా, అలా సాయంత్రం వరకూ భీమిలంతా మనదే అన్నట్టుగా తిరిగి రాత్రి ఎనిమిది గంటలకు విశాఖ వచ్చేరు. ఆ అమ్మాయి ఆటో ఎక్కి వాళ్ళింటి కెళిపోతుండగా— "మళ్ళెప్పుడు మనం కలియడం...." అని బెంగగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు అబ్బాయి.

"ఎప్పుడు సమయం చిక్కితే అప్పుడు...ఆఁ..." ఎవరికీ కనబడకుండా ఆ అబ్బాయి కో ముద్దు నిచ్చేసి గబుక్కున ఆటో ఎక్కేసింది. ఆటో వాల్తేరు అప్లాండ్స్ రోడ్డు పడుతుంటే, ఆ అబ్బాయి ఆసీలుమెట్ట జంక్షన్లో ఆటే చూస్తూ నిల్చున్నాడు.

ఆ అబ్బాయి పేరు శ్రీపతి. ఆ అమ్మాయి పేరు చంప.

* * *

అరెకరం పొలంలో వేసిన పూలమొక్కలు అందంగా ఉన్నాయి. మొక్కలే కాదు, వాటికి పూసిన పువ్వులు కూడా వాటి కున్న అందంతో మిలమిల్లాడుతున్నాయి. పూల మొక్కలే కాదు, రకరకాల క్రోటన్సు మొక్కలు, రెండు జామచెట్లు, మూడు నిమ్మ చెట్లు ఉన్నా యక్కడ.

నిమ్మచెట్టు నీడన వో అమ్మాయి, వో అబ్బాయి నిల్చున్నారు. వాళ్ళ చేతుల్లో ధారా లున్నాయి. వాళ్ళు ఎంచక్కగా పూసిన పువ్వుల్లాగా ఉన్నారు. వాళ్ళిద్దరూ పూలబొమ్మల చొక్కా, గౌనులు వేసుకున్నారు.

"ఒరే, పాలబాబీ, చూశావా. ఆ గులాబీ పువ్వు మీద...'నువ్వు జాగ్రత్తగా ఆ జామచెట్టు పక్కనుంచివెళ్తే నీకు దొరుకుతుంది'' అన్నదా అమ్మాయి.

పాలబాబీ తల వూపాడు.


"అది కాదే, బేబీ. ఆ ప్రక్కన అదిగో...అదిగో... గడ్డి గులాబీమీద... వెళ్ళు— ఎగురు వేగిరం

క్రొత్త శీఘ్ర-చర్యగల సూపర్
వాస్మోల్ 33
తెల్ల వెంట్రుకలు పూర్తిగా మరియు సహజంగా నల్లబడుతాయి.
కేవలం 3 రోజుల్లో
సూపర్ వాస్మోల్ 33 వైజ్ఞానిక పద్ధతిలో తయారు చేయబడిన జిడ్డులేని హెయిర్ ఆయిల్. ఇది మీ వెంట్రుకలను ఎల్లప్పటికి ఆరోగ్యంగా, నల్లగా, నిగనిగలాడేలా వుంచుతుంది.




హైజీనిక్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
పి. ఒ. బాక్స్ 1192
బొంబాయి 400 001
అన్ని కెమిస్టు దుకాణాలలో మరియు మీకు చేరువలోనున్న ప్రముఖ దుకాణాలలో లభిస్తుంది.
nationl 694 TL

Vellin
Today's TOP SELLING
DOMESTIC WET GRINDERS
LITRES: 3/4, 1, 1 1/4, 1 1/2 & 2



నాగరాజు అండ్ బ్రదర్స్,
27—4—50, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం—2
రాయల ట్రేడర్స్,
10/148, మండి బజార్, గుంటకల్.
రేడియో ట్రేడర్స్,
40/22—3, పార్కురోడ్డు, కర్నూలు.
శ్రీరామా ఏజెన్సీస్,
జె. పి. ఎన్. రోడ్డు, వరంగల్—2
మెలోడీ,
ఆబిడ్స్‌రోడ్డు, హైదరాబాద్.
ఉత్పత్తిదారు : స్వాగత్
2..-సి, తంబుచెట్టి వీధి, మద్రాసు- ఫోన్: 3 8 9

చేస్తారో."

పాలబాబీ హుషారుగా ముందుకి పరుగెత్తాడు. బేబీ కూడా ముందుకి నడిచింది. జాగ్రత్తగా, ఏమాత్రం శబ్దంచేయకుండా దారాన్ని జాగ్రత్తగా జారుముడి వేసుకుని ఇద్దరూ రెండు తూనీగల్ని అతి చాకచక్యంగా పట్టేసారు.

పట్టేసి 'హ...హ...' అని గర్వంగా నవ్వుకుని "పద మామయ్య దగ్గరి కెళ్దాం" అని కూడబలుక్కుని మామయ్య దగ్గర కొచ్చారు.

"మామయ్యా...పట్టలేవన్నావ్, చూడు" అని గర్వంగా రెక్కలు కొట్టుకుంటూ, విలవిల్లాడుతూ దారానికి వ్రేలాడుతున్న తూనీగల్ని చూపించారు.

శ్రీపతి ఆ సమయంలో చంప వ్రాసిన ఉత్తరాన్ని చదువుతున్నాడు. ఇవాళుదయం పదకొండుగంటలకు వస్తానని అందులో వ్రాసింది.

"స్కోయ్ ... పట్టేరే ... బాగుంది. ఈ సారి రెండేసి పట్టాలి... తెలిసిందా?" ఇద్దరూ పరుగెత్తబోయి ఆగిపోయారు.

గేటు తెరుచుకుని వచ్చింది చంప. ఆ సమయంలో నిజంగా ఆ అమ్మాయి సంపెంగ పువ్వులాగే ఉంది. పలకబారిన పండు రంగులో శరీరం—దానికి తోడు సంపెంగ పువ్వు రంగు చీరనే కట్టింది. అదే రంగు ఏదో పేరు తెలీని పువ్వు పెట్టుకుంది.

గబుక్కున కుర్చీలోంచి లేచాడు శ్రీపతి.

"రా ... రా ... నీ కోసమే చూస్తున్నాను." ఆ అమ్మాయి మెల్లగా నవ్వుతూ ఆ పిల్లలిద్దర్నీ, వాళ్ళ చేతుల్లో దారాలకి కట్టుబడి ఉన్న తూనీగల్నీ కూడా చూసింది.

"రా ... నా గదిలో కెళ్దాం." అతను ముందుకి నడిచాడు. అతని వెనకాతలే ఆ అమ్మాయి నడిచింది. గది చిన్నదైనా డీసెంట్‌గా ఉంది. గదిలో ఒక పేము కుర్చీ, దాని ముందు ఒక టేబిలూ, దాని మీద ఏవో [illegible] ఉన్నాయి. దాని కానుకుని ఉన్న కిటికీ అరుగు మీద జావేనా గంధం పౌడరు, లాక్టో కేలమిన్ మీడియం సైజు బాటిల్, అటూ ఇటూ ఉన్న నాలుగు గోడలకి మోషన్ బ్రదర్స్ అమ్మాయిల కేలండర్స్ ఉన్నాయి. వెనక షాలిమార్ కేలండర్లో భారతీయ సంప్రదాయ నాట్యాలన్నీ వరసగా వేయబడి అందంగా ఉన్నాయి. స్తంభానికి ఒక వేపున డబ్బాలో మనీ ప్లాంట్ మొక్క ఎండ తగలక కాబోలు ఎర్రబడిన ఆకులతో ఉంది. గోడకి వరసగా పుస్తకాలు ... కాగితాలు ... ఏవేవో ...

"కూర్చో ..." అమ్మాయి కూర్చుంది, తన హేండ్ బేగ్‌ని టేబిల్ మీద పెడుతూ.

"ఇదే నా గది ... సారీ ... మన గది." నవ్వుతూ అన్నాడు శ్రీపతి.

"ఆ పిల్లలెవరు?" అది వినిపించుకోనట్లు అన్నదా అమ్మాయి.

"వాళ్ళా ... ఇంటివాళ్ళ పిల్లలు."

"వాళ్ళచేత తూనీగల్ని పట్టింపించి ఆనందిస్తున్నానన్న మాట. నీలాంటి బుద్ధులు వాళ్ళకీ నేర్పుతున్నావన్న మాట ..." చికాగ్గా అతనివేపు చూస్తూ అన్నది.

అత నేదో చెప్పబోయాడు.

అతను చెప్పే లోపలే —

"అవేం చేసేయి చెప్పు. నోరులేని జీవులు. నువ్వే హాని చేసినా తిరిగి అవి నీ కేమీ చేయవు. నిన్నే ఇంకొకడు కొట్టే డనుకో ... తిట్టే డనుకో నువ్వూరుకుంటావా? బలముంటే తిరగబడతావ్. లేకపోతే తిడతావు. కానీ ... అవి ... ఛీ ... నీ కా రోజే చెప్పాను, అలాంటివి నా కిష్టం లేదని. అలాంటివి చేసేవాళ్ళన్నా, చేయించినా ఐ హేట్ దెమ్. నే నా ఫ్రెండ్‌షిప్‌ని కూడా కట్ చేసేస్తాను తెల్సా... ఐ యామ్ ఎ వెరీ ... వెరీ డెలికేట్ ఎండ్ సెన్సిటివ్ హార్ట్ పెర్సన్. ఐ డోంట్ లైక్ దిస్ టైప్ ఆఫ్ మర్డర్స్... యూ నో దట్—దీసీజ ఆల్సో ఏన్ అఫెన్స్ ..." చంప సీరియస్‌గా చెప్పకెళ్తోంది.

"సారీ ... ఎక్స్‌ట్రీమ్లీ సారీ ... ఇలాంటివి ఇంకెప్పుడూ చెయ్యను. నిన్ను బాధపెట్టే విషయాలు నన్ను కూడా బాధపెడతాయి. నువ్వంటే ఏమిటో ఇవాళే నాకు బాగా తెల్సింది. నిన్నీ వేళే పూర్తిగా అర్థం చేసుకున్నాను. సారీ ... డియర్."

చంప రెండు చేతులూ పట్టుకుని తన బుగ్గల కానించుకుని తర్వాత దగ్గరగా తీసుకుని నుదురు మీదా, జుత్తు మీదా ముద్దు పెట్టుకున్నాడు.

తర్వాత వాళ్ళిద్దరూ చాలా మాట్లాడుకున్నారు. ఈ మధ్య ఆమె కో రెండు సంబంధా లొచ్చాయట. ఇప్పుడప్పుడే పెళ్ళిచేసుకోనని, తనకి డేన్సర్‌గా మంచి పేరు ప్రఖ్యాతు లొచ్చాక అప్పుడు పెళ్ళి చేసుకుంటానని చెప్పిందట.

"ఎందుకు అలా చెప్పానో తెల్సా ..."

"ఎందుకట."

"నే నెప్పుడు పెళ్ళి చేసుకున్నా ... నిన్నే చేసుకుంటాను గనుక" అతని నడుం చుట్టూ చేతులువేసి అతన్ని గట్టిగా వాటేసుకుంటూ అన్నది.

"ఉండు, ఎవరైనా చూస్తారు ... తలుపు తెరిచే ఉంది." గాబరాగా అన్నాడు శ్రీపతి. లేచి తలుపు లోపల గడియ పెట్టి ఇద్దరూ చాప మీద కూర్చున్నారు. శ్రీపతి చంప జుత్తునీ, కళ్ళనీ, బుగ్గల్నీ, నుదుటి మీదా మెడమీదా ... వరసగా ముద్దులు పెట్టుకుంటున్నాడు. చంప గట్టిగా అతన్ని వాటేసుకుంటూ తన్మయతతో మెలికలు తిరిగిపోతోంది. శ్రీపతి చంపని నెమ్మదిగా ఆక్రమించుకొంటూ మీది కొరిగాడు.

"వెలుతురు ..." అన్నాది ఆ అమ్మాయి. గది కిటికీ సందుల్లోంచి బైట వెలుతురు లోనికి వస్తోంది

"వెలుతురు నీ కిష్టంలేదా?" లేదన్నట్టు గోముగా తలూపింది. వెళ్ళి ఒక న్యూస్ పేపర్ తలుపు దగ్గర అడ్డు పెట్టి వచ్చాడు. ఇప్పుడు మసక చీకట్లో వాళ్ళిద్దరే మిగిలారు.

ఆ నెల్రోజుల్లో చాలాసార్లు ఆ మసక చీకటిని వాళ్ళిద్దరూ చూశారు.

* * * *

అది జరిగాక మూణ్ణెల్ల తర్వాత వరకూ వాళ్ళిద్దరూ కలియలేదు. శ్రీపతి జీవిత చర్యలో ఏం మార్పూ లేదు. కానీ ఇన్నాళ్ళూ ఖాళీగా తిరిగేవాడు. కానీ ఇప్పుడు ఒక ట్యూటోరియల్ కాలేజీలో పార్ట్ టైమ్ లెక్చరర్‌గా చిరుద్యోగం దొరికింది. అమాత్రా


"శ్రీ రామ జయము"

## కేదారనాథ్, బదరీనాథ్ తీర్థయాత్రలు

1) కేదారనాథ్ మరియు బదరీనాథ్ (హరిద్వారము, ఋషీకేశములతో) 12 రోజులు
ఢిల్లీ నుండి బయలుదేరు దినములు 3—5—80, 20—5—80, 20—6—80, 9—9—80 మరియు 25—9—80.
చార్జీలు Rs. 500 (I class) Rs. 400 (II class)

2. బదరీనాథ్ మాత్రము (హరిద్వారము, ఋషీకేశములతో సహా) 8 రోజులు
ఢిల్లీ నుండి బయలుదేరు దినములు 7—5—80, 20—5—80, 7—6—80, 20—6—80, 7—7—80, 9—9—80, 25—9—80 మరియు 11—10—80. చార్జీలు Rs. 430 (I class) Rs. 340 (II class)

3. అమర్‌నాథ్ (జమ్ము, శ్రీనగరము, వైష్ణవదేవి మరియు అమృతసర్‌లతో) 17 లేక 18 రోజులు. చార్జీలు Rs. 800 (I class) Rs. 650 (II class)
ఢిల్లీ నుండి బయలుదేరు దినము 20—8—80
25—8—80 శ్రావణ పూర్ణిమనాడు అమరనాథుని దర్శనము.

I class—(Travel by 27 seater luxury deluxe mini bus) II class—(Travel by 40 seater deluxe mini bus) ఢిల్లీ నుండి టూరిస్టు బస్సులో సుఖకరమైన ప్రయాణము. రాత్రి వేళ విశ్రాంతికి సదుపాయమైన వసతి ఏర్పాట్లు. నేర్పు గల దక్షిణాది బ్రాహ్మణులచే పరిశుభ్రమైన, రుచికరమైన భోజనము. పలు సంవత్సరముల అనుభవము కలిగి ఢిల్లీలో పేరుపొందిన యాత్రానిర్వాహకులు శ్రీ కే.ఆర్. శంకరన్‌గారిచే స్పె. యాత్రలు నడుప బడును. పూర్తి వివరములకు సంప్రదించుడు.

(ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమునజరుప ప్రార్థన)

K. R. SANKARAN
6/55, W. E. Area, Karolbagh, New Delhi - 110 005

నికే అతనికి చాలా ఆనందం వేసింది. చంపని కలిసి ఆ విషయమే చెబుదా మనుకున్నాడు. కానీ అకస్మాత్తుగా చంపే కల్పింది.

విశాలాంధ్ర బుక్ స్టాల్లో కృష్ణంరాజు కలిశ్రీ కొనుక్కొని బైటకొస్తున్నాడు.

"హాయ్... శ్రీ ... నీకోసమే...నీ రూమ్ కెళ్తున్నాను." శ్రీపతికి చాలా ఆనందం వేసింది.

"నేనూ నీకోసమే. నీ కో విషయం చెప్పాలి." ఇద్దరూ గౌతమ్ స్వీట్ స్టాల్లో జిలాబ్బని కోవా తెప్పించుకుని తింటూ తనకు దొరికిన చిరుద్యోగం గురించి చెప్పాడు శ్రీపతి.

"నాకు యుగోస్లావియాలో డేన్స్ ప్రోగ్రాం ఇవ్వటానికి ఆహ్వానం వచ్చింది." సంతోషంతో ఉరకలు వేస్తూ చెప్పింది.

"కొత్తోళ్ళు ... ప్రయాణం ... మా డాడీ, నేనూ వెళ్తున్నాం ... వరస టూర్లు ... వరస ప్రోగ్రాములు."

ఆ మాట విని మౌనంగా ఉండిపోయాడు శ్రీపతి.

"ఏం కంగ్రాట్యులేట్ చెయ్యవ్ .." విసుగ్గా అన్నాది.

"నిన్ను చూడకుండా ఉండగలనా. అందుకు నువ్వు ఈ ప్రోగ్రామ్స్ నేను కలకత్తాలో ఉంటే చూస్తేలా ఉన్నావ్."

"అది వేరు" అన్నాడు శ్రీపతి.

"ఆ బెంగ పడకు ... నే వెళ్ళేడూ నీ దాన్నే ... ఇప్పుడు పూర్తిగా నీదాన్నే—తెల్సా... ఇప్పుడు నేను ఒంటి మనిషిని కాదు తెల్సా."

"నిజమా?" ఆశ్చర్యపోయాడు శ్రీపతి.

శ్రీపతి ఒక్కసారి ఇదీ అదీ తెలీని గమ్మత్తైన అనుభూతిని అనుభవించాడు. తనకి బిడ్డ పుడుతుంది. తను నాన్నౌతున్నాడు. ఎవరైనా చూస్తారని, వినుకుంటారనే భయం, బెంగ లేకుండా చంపని గట్టిగా ముద్దు పెట్టేసుకున్నాడు.

"ఉ ... ప్పా ... ని ... య్ ..." సిగ్గుతో విడిపించుకుంది.

ఆ తర్వాత ఇద్దరూ నడుచుకుంటూ కొత్తసారి పేట దారి వెంబడి, కె. జి. హెచ్, కలెక్టర్ ఆఫీసు ప్రక్కనించి జాలరిపేటలోకి నడుస్తున్నారు.

"మనకి పాప ఎప్పుడు పుడుతుంది" అన్నాడు శ్రీపతి.

"పాప పుడుతుందా?"

"పాపే పుడుతుంది. పాపకి మాల అని పేరు పెడతాను. అది మన ప్రేమ మాల ... అవునా?"

వినుకున్నాడు చంప.

"సరి మన పాప ఎప్పటికి పుడుతుంది" లెక్కలు వేస్తున్నాడు శ్రీపతి నడుస్తూనే.

"సరిగ్గా సెప్టెంబర్ నెల్లో......" ఆగిపోయి చూశాడు ప్రక్కన చంప లేదు. వెనక్కి చూశాడు.

జాలరిపేట వాళ్ళతో మాట్లాడుతోంది చుట్టూ జనం మూగారు. గబగబా వెళ్ళి 'ఏమి'టని అడిగాడు.

"చూడు...శ్రీ...ఆ కుక్కని ఎలా చంపు తున్నారో..." గజ్జెపెట్టె అసహ్యంగా, సగం శోకతో ఒట్టు ప్రక్క కూడున్న కుక్కని చూపెడుతూ

# వైద్య విజ్ఞానం

## వాంతులూ, విరేచనాలూ

### డా॥ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

బేబీ పత్తులకు వాంతులు. విన్పాంటుకు విరేచనాలు. బేబి బిబికి బేదులూ, వాంతులూ ఎన్ని మందు లిచ్చినా తగ్గలేదు. చివరికి ఆస్పత్రిలో చేర్చి, కాళ్ల మీద చీలమండ (యాంకిల్) లోపలి భాగం కోసి, ప్రత్యక్షంగా సిరలో సూది గుచ్చి, తద్వారా మూడు రోజులు సెలైనూ, గ్లూకోజూ ఎక్కిస్తే బతికి బయటపడ్డది పాపం!


పిల్లలకు బేదులు పట్టుకుంటే మామూలు విరేచనాలే కదా ఏంచేస్తాయి లెమ్మని ఊరుకో కూడదు. పెద్దలలో మామూలు బేదులు వల్ల సామాన్యంగా ప్రమాదం ఉండదు. కాని పిల్లలలో అలా కాదు. శిశు వైద్యుల ప్రావీణ్యతను పరీక్షించే వ్యాధులలో ముఖ్యమైనది వాంతులూ, విరేచనాలు. ఇది శిశువుల శరీరంలోని ద్రవాన్నీ, విద్యుల్లవణా లనూ తగ్గించివేస్తాయి. తలమీది ఎముకల మధ్య నున్న గుంట లోతు హెచ్చుతుంది. చర్మమూ, నాలికా చాలా పొడిగా ఉంటాయి. నీరు ఎక్కువగా పోయినే పిల్లలు మగతగా ఉంటారు. ఈ పరిస్థితిలో క్రిములు మూత్రపిండాలను సులువుగా ఆక్రమించు కుని, ప్రమాదానికి దారితీయవచ్చు. నీరు విరివిగా విసర్జింపబడినప్పుడు రక్తనాళంలోకి నీటి నెక్కించి పూరించటమే వైద్యుల తక్షణ కర్తవ్యం. ప్రమాద కరమైన ద్రవ లోపం వాటిల్లినప్పుడు రక్తనాళాల లోకి ద్రవాలు ఎక్కించటం కష్టసాధ్యం అవుతుంది. ఒక్కొక్కప్పుడు కాలికి చీలమండ ముందు భాగంలో ఒక చిన్న ఆపరేషన్ చేసి, సిరను ప్రత్య క్షంగా చూసి, సిరలోకి లావుపాటి సూదిని దూర్చి, తద్వారా సెలైను ఎక్కించవలసి వస్తుంది. దీనిని "కట్ డౌన్ మెథడ్" అంటారు. శిశువులలో ద్రవాభావం ఏర్పడినప్పుడు ప్రాణ రక్షణకు ఈ ప్రక్రియ ఒక్కటే శరణ్యం. నీరు విద్యుద్దావణాల నిష్పత్తి సక్రమంగా ఉండటానికి సెలైను ఎక్కించటం చాలా అవసరం.

పిల్లలలో వాంతులూ, బేదులూ కావటానికి కారణాలు చాలా ఉన్నాయి. వీటిలో ముఖ్యమైనవి క్రిములు. పోతపాలు పోసే పిల్లలకు పాలలోనూ, పాల సీసాలలోనూ, పాలపీకెలలోనూ ఉండే క్రిములే ముఖ్యకారణం. పాలుకాచి చల్లార్చి పట్టాలి. సీసాలూ, పీకెలూ పాలు పట్టే ముందు ప్రతిసారీ వేడి నీళ్ళలో మరగబెట్టాలి. ఇలా చేస్తే పిల్లలకు బేదులు రాకుండా చాలా వరకూ కాపాడవచ్చు. పాలు మరీ చిక్కగా ఉన్నా కూడా పిల్లలు హరించుకోలేక బేదులు పట్టుకుంటాయి.

తల్లిపాలు తాగే పిల్లలకు బేదులు కావటానికి తల్లి ఆహారంలోని ఒడుదుడుకులు కారణంకావచ్చు. తల్లులు పుచ్చుకునే మందులు కూడా పాలలో విసర్జింపబడి అతి సారానికి దారి తీయవచ్చు. తల్లి పాలనుంచి పోత పాలకు మార్చినప్పుడు కూడా విరేచనాలు కావచ్చు. పోతపాలలోనే ఒక రకం నుంచి మరొక రకానికి మార్చినా కూడా ఇలా కావచ్చు. పిల్లలకు దంతాలు వచ్చేటప్పుడు కూడా బేదులు కావటం సహజమే.

పిల్లలకు అతిసారం సంభవించటానికి మరొక ముఖ్య కారణం ఆహార లోపాలు. పౌష్టికాహారం లభించని పిల్లలలో అనేక మార్పులు గోచరిస్తాయి. ముఖ్యంగా మాంసకృత్తులు (ప్రోటీన్లు), విట మిన్లు లోపిస్తాయి. విటమిన్ల లోపంలో కొట్టవచ్చి నట్లు కనిపించేది విటమిను 'ఎ' లోపం. దీనివల్ల కళ్ళలోనూ, చర్మంలోనూ, మార్పులు వస్తాయి. శ్వాస మండలంలోని ఎపిథిలియల్ ధాతువుల లోని మార్పుల వల్ల దగ్గూ, జ్వరమూ వస్తాయి. జీర్ణ మండలంలోని ఎపెథిలియల్ ధాతువులలోని మార్పుల వల్ల వాంతులూ బేదులూ వస్తాయి. కాబట్టి పిల్లలకు విటమిను 'ఎ', ఇతర విటమిన్లూ, ప్రోటీన్లూ ఇస్తేనే గానీ అతిసారం తగ్గదు. ఈ ఆహార లోపాలు మితి మీరి పోతే పిల్లలు గిటకబారి పోయి, కళ్ళలో ప్రాణాలు పెట్టుకుని ఉంటారు. ఇలా గిటకబారిపోయిన పిల్లలు తగిన చికిత్స జరగక పోతే మళ్ళీ కొద్ది రోజుల్లోనే లావుగా పూరిపోతారు. ఇది ఆరోగ్య లక్షణం కాదు. ఒళ్ళు పూరిపోయి చర్మం మెనుపుగా తయారై, శిశువు పరిస్థితి క్షీణ దశలోకి పోతుంది. దీనిని 'మెలిగ్నెంట్ మాల్ న్యూట్రిషన్' అంటారు. కొందరు 'క్వాషియార్కర్' అని కూడా ఉంటారు.

శైశవంలో వాంతులూ, విరేచనాలూ తీవ్ర లక్షణాలుగా గుర్తించి, తక్షణం చికిత్స చేయించాలి. పౌష్టికాహారమూ, పరిశుభ్రతా చాలా వరకు వీటిని నిరోధిస్తాయి. *



అన్నది.

"అది కాదు...బాబూ...ఆ కుక్క పిచ్చిది. ఇప్పటికి ఇద్దరు పసిపిల్లల్ని కరిచింది. వాళ్ళ పరిస్థితి విషాదంగా ఉంది. దీన్ని చంపేస్తేనేగానీ పీడా విరగదు." ఒక ఆడమనిషి జవాబు చెప్పింది.

"కుక్క పిచ్చిదట" ఏదో చెప్పబోయాడు శ్రీపతి.

"అయితే చంపుతారా?" కోపంగా అన్నది చంప.

"పోనీలే, పద. మన కెందుకు' అన్నాడు.

"యూ ఆర్ టూ సెల్ఫిష్" అని "ఆ కుక్కని వదిలేయండి" అని గబుక్కున పది రూపాయలు తీసి ఆ ఆడమనిషి చేతిలో పెట్టి, సుతారంగా పడుకున్న కుక్కవేపు ఒకసారి చూసి "కమాన్" అని ముందుకు నడిచింది చంప.

జాలరివాళ్ళు ఆశ్చర్యంగా చూస్తున్నారు వాళ్ళిద్దర్నీ.

ఇద్దరూ అలా నడుచుకుంటూ రామకృష్ణా బీచ్ దాటి వచ్చి పిల్లల రైలు బండిలో కూర్చున్నారు.

"అయితే నీ ప్రయాణం ఎప్పుడు."

"వచ్చే నెల ఇరవై ఆరు" అన్నాది చంప.

"నువ్వు తిరిగొచ్చే లోపల నేను మంచి ఉద్యోగం సంపాదించుకుంటాను. అప్పుడు మనిద్దరం హాయిగా ఉండొచ్చు...అవునా."

తలూపింది.

ఇద్దరూ ఉప్పూ కారం కలిపిన మామిడిముక్కలు కొనుక్కొని తింటూ, నడుచుకుంటూ బస్సు దగ్గర కొచ్చారు.

"మళ్ళీ మనం కలియడం?"

"మరి ఇప్పట్లో కలియను. నేను డాన్స్ రిహార్సల్స్‌కి హైదరాబాదు వెళ్తున్నాను. అట్నించలాగే ప్రయాణం...ఉత్తరాలు వ్రాస్తాను." శ్రీపతి చెయ్యి పట్టుకొని అన్నాది.

శ్రీపతి ఆటో పిల్చాడు.

ఎక్కబోతూ, ఆగిపోయి అన్నాది చంప:

"నీతో విషయం చెప్పడం మరిచాను. ఆపరేషన్లు ఫ్రీగా చేస్తారు. వాటిని ఉపయోగించుకోవాలి. పిల్లలకి ఇప్పుడేం తొందర? పెళ్ళయ్యాక పద్నాలుగు పుడతారు. మరి ఇప్పుడు...ఇలా నేను డాన్స్ ఎలా చెయ్యగలను..."

ఆమె చెప్తున్నదేమిటో అర్థం కాలేదు శ్రీపతికి.

"అందుకే ఎబార్షను చేస్కోవాలనుకుంటున్నాను. మా ఫ్రెండు ఒకర్తె ఉందిలే డాక్టరు—చేసేస్తానంది. అది చెప్పాలిగదా. నువ్వేం బాధపడకు." నవ్వుతూ, హుషారుగా నవ్వుతూ, చలాకీగా నవ్వుతూ ఆటో ఎక్కింది చంప.

శ్రీపతికి తను ఎక్కడున్నాడో తెలియని స్థితి ఏర్పడింది. ఏదో చెప్దామని, ఏదో అడుగుదామని అనుకున్నాడు. ఏదీ చెప్పలేకపోయాడు. ఏమీ అడగలేకపోయాడు. అతనికి ఒక్కసారి చీకటిలో తను చంపిన కందచీమ, తన రూమ్ దగ్గర పిల్లలు చంపిన తూనీగలు, జాలరిపేటలోని పిచ్చి గజ్జికుక్క ఎందుకో జ్ఞాపకం వచ్చాయి. *



6 వ తరగతినుంచి 10 వ తరగతి మరియు మె. టిక్
కోరుకొండ - తాడికొండ ఎంట్రన్స్ పరీక్షలకు హాస్టల్ / ఓరల్
కోచింగ్ ... హాస్టల్ వసతులు

# ప్రసాద్ కామర్స్ కాలేజి

బృందావన్ గార్డెన్స్ * గుంటూరు 522006.

డైరక్టుగా ... B.A. | B.Com. | M.A.
ప్రైవేటుగా LAW | B.Ed. | M.Ed.








**FOR A BRIGHT CAREER**

**Radio - TV - Audio** ....... 6 June
**Refrigeration**
**-Air Conditioning** ....... 6 June
**Electrician / Wiremen** .... 6 June
**Scooter mechanic** ..... 6 June

6 months course with excellent faculty and practical training.
Suitable for matriculate or non-matriculates with good English.
Become economically independent by learning a technical trade like many others who made their way through Datamatics way.

**HOSTEL ACCOMMODATION AVAILABLE FOR OUT STATION CANDIDATES.**

all the technical courses commence every 3 months

**dc Datamatics corporation**
Liberty Buildings, Bashirbagh, Hyderabad.